## ప్రభుత్వ స్థలాలు ప్రైవేట్ వ్యక్తులు కబ్జా.. రెవెన్యూ అధికారుల సహకారం..?

### - భారీగా చేతి వాటం..

బొమ్మనహాళ్, మే 7 ప్రభాతవార్త



ప్రభుత్వ స్థలంలో నల్లబండలు నాటిన దృశ్యం

మండల పరిధిలోని ఉద్దేహాళ్ గ్రామంలో విలువైన ప్రభుత్వ స్థలాలను రెవెన్యూ అధికారులు లే ఔట్లలో గల ఖాళీగా ఉన్న స్థలాలను చూపించి ఆ స్థలాలను గుట్టు చప్పుడు కాకుండా బడా బాబులకు అప్పగిస్తున్నారని స్థానికులు తెలిపారు. ఖాళీ స్థలాల్లో లే ఔట్లు వేసి నిరుపేదలకు ఇవ్వకుండా బడా బాబులకు కట్టబెట్టి ధనార్జన పొందుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే నెంబర్ 280, సర్వే నెంబర్ 216 సి, సర్వే నెంబర్ 217బి, సర్వే నెంబర్ 246సి సర్వే నెంబర్లలోగల ఖాళీ స్థలాలను స్థానిక రెవెన్యూ అధికారులు వారితోపాటు కొంత మంది కలిసి అప్పనంగా బడా బాబులకు అప్పగిస్తున్నారని స్థానికులు అంటున్నారు. ఖాళీ స్థలాల్లో ప్రభుత్వం కోసం అంగన్‌వాడీ భవనాలు, హెల్త్ సెంటర్లు, గ్రామ అభివృద్ధికి ఉపయోగించాల్సిన స్థలాలను ఎక్కడ ఖాళీ ఉంటే ఆ స్థలాల్లో కొంత మంది ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించినట్లు స్థానికులు తె లిపారు. ఎంతో మంది నిరుపేదలు ఇంటి స్థలాల కోసం సచివాలయాల్లో దరఖాస్తు చేసుకున్న వారికి పట్టించుకున్న నాథుడే లేడని, అప్పనంగా, ఇష్టానుసారంగా భారీ మొత్తాల్లో ముడుపులు తీసుకుని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నించారు. అధికారులు దగ్గరుండి నల్లబండలు నాటించి ధనార్జన పొందుతున్నారని స్థానికులు విమర్శించారు. డబ్బులు ఇస్తే ప్లాట్లు, ప్రభుత్వ భూములు, చివరకు రికార్డులు సైతం అధికారులు ఎవరి ప్రమేయం లేకుండా నేరుగా సెటిల్ మెంట్లు చేస్తున్నారని పైన కనబర్చిన సర్వే నెంబర్లపై పెరిగిన అక్రమాలను, డివిజనల్, జిల్లా అధికారులు విచారణ జరిపించాలని స్థానికులు కోరుతున్నారు. పై విషయమై స్థానిక తహశీల్దారు శ్రీనివాసులును వివరణ కోరగా మాకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని దాటవేశారు.

## మండల టాపర్లుగా నిలిచిన ముగ్గురు విద్యార్థులు

బెలుగుప్ప, మే 7 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో మండల టాపర్లుగా 10వ తరగతి విద్యార్థులు 600 మార్కులకు గాను 500పైబడిన మార్కులు సాధించిన శ్రీనివాస విద్యానికేతన్‌కు సంబంధించిన విద్యార్థి బి.మోక్షిత్‌సాయి 568, కాలవ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బి.నందిని 560, కాలువ పల్లికి చెందిన విద్యార్థిని బిందు 558 సాధించారని మండలంలో కూడా 11 జిల్లా పరిషత్ పాఠశాలల్లో కూడా ఎక్కువ సంఖ్యలో పాసయ్యారని మండల విద్యాధికారి మల్లారెడ్డి తెలిపారు.

## 10వ తరగతి మండల టాపర్ తనూజ



తనూజకు స్వీట్ తినిపిస్తున్న ఎస్‌ఓ నీలిమ

లేపాక్షి, మే 7 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కస్తూరిబా పాఠశాలలో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో తనూజ 584/600 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. అత్యధిక మార్కులు రావడంతో కస్తూరిబా ఎస్‌ఓ నీలిమ విద్యార్థిని తల్లిదండ్రులు శ్రీనివాసరెడ్డి, అనితలు ఆనందం వ్యక్తం చేస్తూ స్వీట్లు తినిపించారు. కష్టపడి చదివినందుకు తల్లిదండ్రులైన మాకు గ్రామానికి అలాగే మండలానికి మంచి పేరు తీసుకొచ్చిందన్నారు. విద్య నేర్పిన గురువులకు ఎల్లప్పుడూ రుణపడి వుంటామన్నారు.

## భూమి ఆక్రమనకు గురవుతుంది న్యాయం చేయండి సారు

కంబదూరు,మే 7,ప్రభాతవార్త:



పొలం వద్ద రైతు

మండలంలో రోజు రోజుకు భూ కబ్జాలు పెరాగిపోతున్నా యి. కోర్టు అదేశాలను సైతం లెక్కచేయకుండా భూములను అక్రమాం చేదుకు అడ్డంగా ప్రణాళి కలు రూపోందిస్తున్నారు. ఈ తతంగం అంతా అధికారు లకు తెలిసినా కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. కంబదూరు గ్రామ రెవెన్యూ పరిధిలో 538-1 సర్వే నెంబర్‌లో ఒకప్పుడు చక్కర రామప్ప అనే రైతు తనకున్న 2ఏకరాల 22 సెంట్లు విస్తీర్ణంలో సాగు చేసుకుంటూ జీవనం సాగించే వాడు. చాల సంవత్సరాల క్రితం తండ్రి మరణించడంతో ఆ పోలాన్ని కుమారుడు నాగార్జున సాగు చేసుకుంటున్నా డు. ఈ మద్య కాలంలో కొంత మంది వ్యక్తులు తమ పోలాన్ని అక్రమిం చెందుకు ప్రయత్నిస్తున్నారని సాగు రైతు నాగార్జున అరోపిస్తున్నారు. పలు మార్లు రెవెన్యూ అధికారుల దృష్టికి సమస్యను లీసుకెళ్లినప్పటికి పట్టించుకోలెదన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని రైతు కోరుచున్నాడు

## పలు శుభకార్యాలలో పాల్గొన్న వైస్‌ఆర్‌సిపి యువనేత

శెట్టూరు, మే 7 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ఆదివారం పలు శుభకార్యాల్లో రాష్ట్ర శిశువు సంక్షేమ శాఖ మంత్రి కెవి.ఉషాశ్రీ చరణ్ భర్త చరణ్ శుభకార్యాల్లో పాల్గొని శుభకాంక్షలు తెలియజేశారు. తర్వాత అభిమానులు ఆత్మీయ సమావేశం ముచ్చర్లపల్లిలో ఏర్పాటు చేశారు. సభలో పాల్గొని అభిమానుల్ని ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరించి నూతన ఉత్తేజం కార్యకర్తలు నింపారు. ఈ కార్యక్రమంలో, పెరుగు పాలెం సర్పంచ్ తీన్మార్ తిమ్మరాజు, వైసీపీ చెవులు కిష్టప్ప, మండల యువ నాయకులు, ముత్యాలు, మాజీ ఉపసర్పంచు పోస్టర్ రామకృష్ణ, టైగర్ వన్నూరు స్వామి, హిమామలి, దేవిలాల్, శ్యామ్‌సుందర్ చౌదరి, మిద్ది సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



శుభకార్యంలో పాల్గొన్న చరణ్

## మంత్రి వ్యాఖ్యలను ఖండించిన మాజీ ఎమ్మెల్యే ఉన్నం

- అపద్దపు హామీలతో కాలం గడుపుతున్న మంత్రి
- నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించని మంత్రి
- చంద్రబాబును విమర్శించే హక్కు మంత్రికి లేదు



మాట్లాడుతున్నా నాయకులు

కంబదూరు,మే 7,ప్రభాతవార్త:

అనంతపురం జిల్లా కేంద్రం జిల్లా పరిషత్ సమావేశపు భవనంలో నిన్నటి రోజున జరిగిన సర్వసభ్య సమావేశంలో మంత్రి ఉషా శ్రీ చరణ్ మాట్లాడుతూ టిడిపి హయాంలో చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసింది శూన్యం అని వాఖ్యానించారు. మంత్రి వాఖ్యలను ఖండిస్తూ ఆదివారం కంబదూరు పార్టీ కార్యలయంలో టిడిపి రాష్ట్రా ఉపాధ్యక్షులు మాజి ఎమ్యెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి మాట్లాడుతూ మంత్రిపై నిప్పులు చెరిగారు. చంద్రబాబు హయాంలో అభివృద్ధి జరగలేదనేది దుర్మార్గపు వాక్యలని అన్నారు. కంబదూరు మండలంలో వేసిన సీసీ రోడ్లు చాలా వరకు టిడిపి హయాంలోనే వేశామన్న విషయం మంత్రి మర్చిపోయిందని కౌంటర్ ఇచ్చారు. తమ ప్రభుత్వ అధికారంలో ఉన్నప్పుడు 5 ఏకరాలు 10 ఏకరాలు కలిగిన రైతులు కూడ రేషన్ బియ్యం, పెన్షన్ ఇచ్చామన్నారు. మంత్రి అభివృద్ధిని మరచి ఆధాయంపై దృష్టిపెట్టారని విమర్శించారు. అనంతరం రాష్ట్ర కార్య నిర్వహక కార్యధర్శి రామ్మోహన్ చౌదరి మాట్లాడుతూ మంత్రి ప్రమాణ స్వీకారం తర్వాత వేలాది మంది కార్యకర్తల నడుమ బహీరంగ సభలో బిటిపీ కాలువ పనులు పూర్తి చేసి అన్ని చెరువులకు నీరు అందిస్తానని హామి ఏమైదని అయన ప్రశ్నించారు. టిడిపి హయాంలో కాలున పనులు 30 శాతం పూర్తి చేస్తే, అప్పటి వరకు మ ంత్రి హయాంలో ఒక్క గంపెడు మట్టి తీసిందా అని అడిగారు. చంద్రబాబు నాయుడు పై విమర్శలు చేస్తే ఊరి కునేదేలేదని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో దండ వెంకటేశులు, శ్రీశైలం దేవాలయ మాజి కమిటి మెంబర్ శివ శంకర్, కళ్యాణదుర్గం రూరల్ కన్వీనర్ వెంకటేశులు తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## 10వ శతాబ్దం చోళ రాజుల కాలం నాటి విగ్రహం లభ్యం

కంబదూరు,మే 7,ప్రభాతవార్త:



లభ్యమైన విగ్రహం

మండల కేంద్రంలోని అక్కమ్మ ఆలయ సమీపంలో రైతులు పొలం పనులు చేపడుతుండగా 10వ శతాబ్దం చోళ రాజుల కాలం నాటి ఒక పురాతన విగ్రహం లభ్యమైంది. ఈ ప్రాంతాన్ని ఒకప్పుడు చోళ రాజుల పరిపాలించడంతో అనేక చారిత్రక అధారాలు, విగ్రహాలు బయటపడే అవకాశం ఉందని గ్రామస్తులు అంటున్నారు. ఇదే ప్రాంతంలో కంపచేట్లు తొలగిస్తుండగా ఒక పురాతన ధ్వజ స్తంభాన్ని కూడ రైతులు గుర్తించారు. పురావస్తు శాఖ అధికారులు పరిశీలన తరువాత అభ్యమైన విగ్రహం యేక్క చరిత్ర తెలుస్తుదన్నారు. గతంలో కూడ ఈ ప్రాంతంలో అనేక విగ్రహాలను గుర్తించిన పూరావప్తు అధికారులు వాటిని రక్షణ కల్పిండంలో విఫలమవుతున్నారు.

## బెలగలేశ్వరప్ప స్వామి నూతన ఆలయాన్ని సందర్శించిన జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

**మొదటిపేజి తరువాయి...** వచ్చిన వైఎస్‌ఆర్‌సిపి కార్యకర్తలకు తెలియజేశారు. జగన్‌ను సీఎం చేయడం వల్ల ఎంతో మన రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని, విద్యార్థులకు పెద్ద పీట వేశారని, వైజాక్ సిటీని రాజధాని చేస్తే పోర్టు, హర్బర్లు ఎంతో అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఆనాడు మాజీ ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు 40 సంవత్సరాలు అని చెప్పుకుంటున్నారే తప్పా ఇంత వరకు ఏం చేయలేదని, అమరావతిని నిర్మించేదాని కోసం 27 గ్రామాలను వాడుకున్నాడు, కానీ మిగతా వారికి సహకరించడం లేదని గంటాపదంగా తెలియజేశారు. జగన్ ముఖ్యమంత్రి కావడం వల్ల అన్ని వర్గాలను సమానంగా చూస్తున్నాడు కాబట్టి మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ మాజీ మార్కెట్‌యార్డు రమణయాదవ్, తిప్పారెడ్డి, మోహన్‌కుమార్, వెంకటేషులు, మహ్మద్ రఫి, ఇబ్రహీం, పెద్దన్న, పరమేశ్వరప్ప, జీడిపల్లి రాజు, సాయి, సీర్పి బసవరాజు, శ్రీనివాసులు, గుండ్లపల్లి ఆంజినేరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కౌల్‌బజార్ ప్రజలతో అనుబంధం ఉంది.... తప్పక ఓటేస్తారు

### - బళ్లారి గ్రామీణ బీజేపీ అభ్యర్థి బి.శ్రీరాములు భారీ రోడ్ షో ప్రసంగం

**బళ్లారి, మే07, ప్రభాతవార్త ;** బళ్లారి రూరల్ క్షేత్రం బీజేపీ అభ్యర్థి బి.శ్రీరాములు నగరంలోని కౌల్‌బజార్‌లో భారీ రోడ్ షో జరపగా, వేల సంఖ్యలో ప్రజలు గుమిగూడి శ్రీరాములకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వాహనం నుంచి ప్రసంగించిన బి.శ్రీరాములు కౌల్‌బజార్ ప్రజలు స్పందన చూస్తుంటే తాను గెలుపు సాధించినట్లేనని పేర్కొన్నారు. కౌల్‌బజార్ ప్రజలతో తనకు చిన్ననాటి నుంచి అనుబంధం ఉన్నదని, గల్లీ గల్లీలో ప్రతి ముస్లీం ఇంట్లో తనకు స్నేహితులు ఉన్నారని, వారితో కుటుంబ సభ్యుడిగా కలిసిమెలిసి తిరిగానని చెప్పారు. ఈసారి తాను రూరల్ క్షేత్రం నుంచి పోటీ చేస్తుండడం నాకంటే ఎక్కువగా ఆనందంగా మీరున్నారని తెలిపిన ఆయన, మీ సంతోషంతోనే ఎమ్మెల్యేగా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ వారు ఎన్ని గ్యారెంటీ యోజనలు తీసుకొచ్చినా నమ్మవద్దని తెలిపిన శ్రీరాములు ఎమ్మెల్యే నాగేంద్ర కౌల్‌బజార్ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడం పట్ల విమర్శించారు. కౌల్‌బజార్ పోలీస్‌స్టేషన్ నుంచి బాబా సర్కిల్ వరకు బృహత్ రోడ్ షో జరిపిన శ్రీరాములుకు అభిమానులు, కార్యకర్తలు మేళతాళాలతో చిందులు వేస్తూ శ్రీరాములపై పూల వర్షం కురిపిస్తూ ప్రచారంలో స్వాగతం పలకడం కనిపించింది. శ్రీరాములతో పాటు పార్టీ నాయకులు, ముస్లీం మతగురువులు కొందరు పాల్గొనడం విశేషం.

కౌల్‌బజార్‌లో శ్రీరాములు భారీ ప్రచార దృశ్యం →



## నూతన గృహ ప్రవేశానికి హాజరైన మాజీ మంత్రి పరిటాల సునీత





వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న పరిటాల సునీత, శ్రీరామ్‌లు





రాప్తాడు, మే 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని మరూరు గ్రామంలో చిన కదరయ్య స్వామి దర్శించుకుని అనంతరం కంసాలి రామచంద్ర ఆచారి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో రాప్తాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కంసాలి రామచంద్ర ఆయన కుటుంబ సభ్యులు, కురుబ పసుపుల నరసింహుడు పరిటాల శ్రీరామ్, పరిటాల సునీత, మండల, గ్రామ తేదేపా నాయకుల సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగింది.

## ఎవరు ఏమి ఇచ్చినా తీసుకోండి..... ఓటు మాత్రం నాకు వేయండి

### - బీజేపీ అభ్యర్థి గాలి సోమశేఖర్‌రెడ్డి హితవు

బళ్లారి, మే07, ప్రభాతవార్త ;



విశాల్‌నగర్‌లో ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డిని స్థానికులు ఆత్మీయంగా సత్కరించినప్పటి దృశ్యం

ప్రజాప్రభుత్వ వ్యవస్థలో ఓటుహక్కు వినియోగించుకునేందుకు ప్రలోభాలకు గురి చేయడం సరికాదు. అయితే నేటి రాజకీయ వ్యవస్థ చూస్తే హేయకరంగా ఉన్నదని, ఎన్నికల ప్రకటనకు ముందే కుక్కర్లు, చీరలు పంచారు. ఇప్పుడు మళ్లీ ఏమైనా ఇవ్వొచ్చు, ఇచ్చింది తీసుకోండి, అయితే ఐదేళ్లుగా నగరంలో తాను అభివృద్ధి పనులు చేసింది చూసి బీజేపీకి ఓటు వేయండని స్థానిక ఎమ్మెల్యే బీజేపీ అభ్యర్థి గాలి సోమశేఖర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. నగరంలోని విశాల్‌నగర్, హనుమాన్‌నగర్ తదితర చోట్ల సంచరించి ప్రచారం చేపట్టారు. ఉదయం బండిమోటు, ఇందిరానగర్, బళ్లారప్ప కాలనీ తదితర ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేసిన గాలి సోమశేఖర్‌రెడ్డికి ఓటు అభ్యర్థించారు. గత ఐదు సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో గుంతలు పడి శిథిలమైన రోడ్డు ఉండేదని, బురద గుంతలతో ప్రమాదకరంగా ఉన్న రోడ్లన్నింటినీ తాను కాంక్రీట్ రోడ్లుగా మార్చినట్లు చెప్పారు. వీధి దీపాలు, డ్రెయినేజీ వ్యవస్థ ఎలా చక్కబెట్టానో మీకు తెలుసు కదా అని చెప్పారు. నగరంలో సమస్య ఎక్కడ ఉన్నా తక్షణమే స్పందిస్తున్నట్లు తెలిపిన ఆయన, నగరంలో ముఖ్యమైన రోడ్లను విశాలంగా విస్తరించే కార్యాన్ని చేపట్టినట్లు ఉద్యానవనాల అభివృద్ధి, తాగునీటి వ్యవస్థ చక్క దిద్దేందుకు నూతన చెరువుల నిర్మాణం చేపట్టినట్లు, మాది డబ్బు రాజకీయం కాదు, అందుకే ఎవరూ ఏమీ ఇచ్చినా తీసుకొని అభివృద్ధి కోసం పాటుపడే బీజేపీ కమలం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మాజీ మేయర్ కె.బసవరాజ్, మాజీ ఉప మేయర్ శశికళ, వీరశేఖర్‌రెడ్డి, ఎస్.మల్లన్నగౌడ, ఎస్.శ్రీనివాస్ మోత్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్‌బాల్ చేతబట్టిన బీజేపీ కార్పొరేటర్ అశోక్‌కుమార్

బళ్లారి, మే07, ప్రభాతవార్త ;



గాలి లక్ష్మి అరుణ నేతృత్వంలో కేఆర్‌పీపీ పార్టీలో చేరిన బీజేపీ కార్పొరేటర్ అశోక్‌కుమార్‌ను ప్రచారసభలో ఆహ్వానించినప్పటి దృశ్యం

ఈనెల 10వ తేదీన జరిగే ఎన్నికల నేపథ్యంలో వ్యవధి రెండు రోజులు మాత్రమే ఉన్నా బళ్లారిలో రాజకీయ చదరంగం క్రీడ రోజుకో మలుపు తిరుగుతోంది. నగరంలో రెండు జాతీయ పార్టీలకు సవాల్‌గా ఎన్నికల బరిలో నిలిచిన కర్ణాటక రాజ్య ప్రగతిపార్టీలోకి సదరు రెండు పార్టీల నుంచి నాయకులదండు వలస వెళ్తుండడం కనిపిస్తున్నది. ఇప్పటికే బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి పలువురు నాయకులు, కార్యకర్తలు కేఆర్‌పీపీ చిహ్నం ఫుడ్‌బాల్ ఆడేందుకు వెళ్లగా, మరికొందరు నాయకులు నేడు రాత్రి, రేపు, ఫుడ్‌బాల్ జట్టులో చేరనున్నారు. ఆదివారంనాడు బీజేపీ ప్రధాన కార్యదర్శి మహానగరపాలికె 18వ వార్డు బీజేపీ కార్పొరేటర్ కె.ఎస్.అశోక్‌కుమార్ తన మందీమార్బలంతో బీజేపీని వీడి కేఆర్‌పీపీ తీర్థం పుచ్చుకున్నారు. కేఆర్‌పీపీలో చేరిన బీజేపీ కార్పొరేటర్ రెండో వికెట్ అశోక్‌కుమార్ చేరికతో జిల్లా బీజేపీలో గందరగోళం నెలకొన్నది. ఇటీవలే 10వ వార్డు కార్పొరేటర్ కోనంకి తిలక్ బీజేపీ నుంచి కేఆర్‌పీపీలోకి చేరిన విషయం విధితమే. తాజాగా కె.ఎస్.అశోక్‌కుమార్ పార్టీలో చేరారు. మరికొందరు కాంగ్రెస్ నాయకులు కూడా కేఆర్‌పీపీలో చేరేందుకు సిద్ధమైనట్లు విశ్వసనీయ సమాచారం. తెల్లారేలోగా ఆ సంగతులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. హవంబావి ప్రాంతంలో కేఆర్‌పీపీ అభ్యర్థి గాలి లక్ష్మిఅరుణ ఆదివారంనాడు బహిరంగ సభ నిర్వహించగా, భారీ జనం హాజరై గాలి లక్ష్మిఅరుణకు విజయ సంకేతం చూపారు. ఇదే సందర్భంలో వాహనం నుంచి గాలి లక్ష్మిఅరుణ ప్రసంగిస్తూ ఈసారి మహిళ అయిన తనకు ఓటువేసి గెలిపించాలని, మీ ఇంటి ఆడబిడ్డ కంటే ఎక్కువగా ప్రేమాభిమానాలు ప్రచారంలో చూపారు. తానెప్పుడూ రుణపడి ఉంటానని, తప్పనిసరిగా 10న జరిగే పోలింగ్‌లో ఫుడ్‌బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్పొరేటర్ అశోక్‌కుమార్ తమ పార్టీలో చేరడం పార్టీకి మరింత బలాన్ని ఇచ్చినట్లయ్యిందని చెప్పారు. ఈ సందర్భంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గుగ్గరహట్టిలో నారా భరత్‌రెడ్డి పరంగా ప్రచారం జోరు

### - స్థానిక నాయకులు హొన్నూరుస్వామి, ఆనంద్, ప్రహ్లాద్‌ల చేరిక

బళ్లారి, మే07, ప్రభాతవార్త ;



గుగ్గరహట్టిలో నారా భరత్‌రెడ్డి ప్రచార దృశ్యం

నగరంలోని 4వ వార్డు గుగ్గరహట్టి ప్రాంతంలో ఆదివారం నాడు కాంగ్రెస్ అభ్యర్థి నారా భరత్‌రెడ్డి పరంగా ఏఐసీసీ వక్త, రాజ్యసభ సభ్యుడు డా.సయ్యద్ నాసీర్ హుసేన్, మాజీ బుడా అధ్యక్షుడు హుమయూన్‌ఖాన్‌లు భారీ రోడ్‌షో నిర్వహించి ప్రచారం చేపట్టారు. ప్రచార వాహనంలో ర్యాలీగా బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు గుగ్గరహట్టి ప్రధాన వీధుల్లో సంచరించి ప్రజలకు అభివాదం చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థి నారా భరత్‌రెడ్డికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన రాజ్యసభ సభ్యుడు సయ్యద్‌నాసీర్ హుసేన్ రాష్ట్రంలో ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, నిరుపేద, మధ్యతరగతి ప్రజల కష్టనష్టాలను తీర్చేందుకు కట్టుబడి ఉంటుందని, కావునా మీరందరూ నారా భరత్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటుకు సహకారం అందించినట్లవుతుందని పిలుపునిచ్చారు. తాము గుగ్గరహట్టి ప్రజల స్పందన చూస్తుంటే భరత్‌రెడ్డికి గుగ్గరహట్టి నుంచే అత్యధిక మెజార్టీ వస్తుందన్న విశ్వాసం ఉన్నదన్నారు. రాజకీయాల్లో రాక ముందే భరత్‌రెడ్డి ప్రజలకు సామాజికంగా, ఆర్థికంగా సేవలు అందించారని, ఇప్పుడు ఎమ్మెల్యే అయితే మీ ప్రతి సమస్యను పరిష్కరించేందుకు అందుబాటులో ఉంటారని, భరత్‌రెడ్డికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఇదే సందర్భంలో స్థానిక నాయకుడు హొన్నూరుస్వామిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. భరత్‌రెడ్డి గెలుపుకు కృషి చేయాలంటూ సయ్యద్‌నాసీర్ హుసేన్ సూచించారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అస్లాం, కాంగ్రెస్ అసంఘటిత కార్మికవిభాగం జిల్లా అధ్యక్షుడు అలివేలు సురేష్, తాండ్ర సతీష్, ఎర్రిస్వామి, అగిరప్ప, మౌలా, ఆనంద్, ప్రహ్లాద్, జిల్లాన్ తదితర కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# చింతలరాయుని ఆలయ శిల్పకళ అద్భుతం










తాడిపత్రిఅర్బన్, మే 7 ప్రభాతవార్త పట్టణంలోని పురాతన శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయ శిల్పకళ అద్భుతమని అనంతపురం జిల్లా కన్స్యూమర్ కోర్టు జడ్జి శ్రీలత, చిత్తూరు జిల్లా కోర్టు అడ్మి షన్ ఆఫీసర్ ఎఒ ప్రసన్నకు మార్లు పేర్కొన్నారు. ఆదివారం వారు వేర్వేరుగా శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ కమిటీచైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి, ఇఒ సుబ్రమణ్యం సూచనల మేరకు కమిటీ సభ్యులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు గావించారు. వారికి ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు శేషవస్త్రం, పూలమాలలతో సత్కరించి ఆలయం చిత్రపటం అందచేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



జడ్జికి ఆలయం చిత్రపటం అందచేస్తున్న దృశ్యం


















































